ఘనంగా ఈద్- ఉల్-ఫితర్



హిందూపురం: ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ విశిష్టతను తెలియజేస్తున్న మతపెద్ద మౌలానా అబ్దుల్ మన్నన్



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



ప్రార్థనలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులు దీపిక,శాంతమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

సాక్షి నెట్‌వర్క్: కారుణ్యానికి, మానవత్వానికి, దయాగుణానికి, శాంతికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవార సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో 30 రోజులపాటు ఉన్న కఠిన ఉపవాస దీక్షలను విరమించి గురువారం రంజాన్ పండుగను ఆచరించారు. హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటిల్లిపాది కొత్తదుస్తులు ధరించి బంధువులు, మిత్రులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ర్యాలీగా మసీదులకు చేరుకొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త సందేశాలను మత పెద్దలు వివరించారు. అల్లా చూపిన మార్గం అత్యంత శ్రేష్టమైనదని తెలియజేశారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని సూచించారు. పెనుకొండ పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లింలు ఈద్గా మైదానానికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంత్రి ఉషశ్రీచరణ్ ఈద్గా వద్దకు వెళ్లి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అల్లా చల్లగా చూడాలని ఆకాంక్షించారు. హిందూపురంలో ఆల్ హిలాల్, నింకంపల్లి, ముక్కిడిపేట, మేళాపురం తదితర ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తమ కుటుంబం, జీవించే ఊరు రాష్ట్రం, దేశంతోపాటు సమస్త విశ్వం సుఖశాంతులతో పరిఢవిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతపెద్దలు మౌలానా అబ్దుల్ మన్నన్ ప్రసంగిస్తూ అల్లా దృష్టిలో అందరూ సమానులేనని. నెలరోజుల పాటు కఠినదీక్షలు పాటించిన ప్రతి ఒక్కరికీ అల్లా ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆగ్రోచైర్మన్ నవీన్‌నిశ్చల్, వైఎస్సార్‌సీపీ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి టీఎన్.దీపిక, పార్లమెంట్ అభ్యర్థి బి.శాంతమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు ఇర్షాద్ అహ్మద్, ఆసీఫ్‌వుల్లా, రోషన్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, మన్సూర్, కట్లబాషా, చాంద్‌బాషా, శ్రీరాంరెడ్డిలు ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేసి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మడకశిర వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లింకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రొద్దం మండల కేంద్రంలోని జామియ మసీదు నుంచి పావగడ-పెనుకొండ ప్రధాన రహదారి పక్కనున్న ఈద్గా వరకు ముస్లింలు ర్యాలీగా చేరుకుని ముతవల్లి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమరాపురంలో జామీయా, మక్కా మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్ సమీపంలో ఈద్గా మైదానం చేరుకున్నారు. అక్కడ ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి, పత్తికుంటపల్లి, మాగేచెరువుతోపాటు సోమందేపల్లిలో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. చిలమత్తూరు, లేపాక్షి మండలాల్లోని పలు గ్రామాల్లో ముస్లింలతో ఈద్గా మైదానాలు కిటకిటలాడాయి. భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. పెనుకొండ మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా రొళ్ల, పరిగి మండలాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. రొళ్లలో నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. పావగడలో వేలాది మంది ముస్లింలు ఊరేగింపుగా ఈద్గా మైదానం చేరుకొని ప్రార్థనలు చేశారు.

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

పెనుకొండ: రంజాన్‌తో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రిఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. గురువారం మంత్రి దంపతులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజుల పాటు కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు రాష్ట్ర వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని మంత్రి పేర్కొన్నారు.



లేపాక్షి: ఈద్గా మైదానంలో ప్రార్థనలు



రొద్దం: ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



అమరాపురంలో ఈద్గాకు వెళ్తున్న ముస్లింలు



అమరాపురంలో ఈద్ ముబారక్ చెప్పకుంటున్న చిన్నారులు

క్లుప్తంగా

మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జిగా బి.అనంతరాజు



బి.అనంతరాజును సన్మానిస్తున్న నవీన్ నిశ్చల్

రొళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనల మేరకు మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జిగా జెడ్పీటీసీ సభ్యుడు బి.అనంతరాజును నియమించినట్లు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బి.అనంతరాజును పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, మాజీ మంత్రి, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు హెచ్‌బీ నర్సేగౌడు, మడకశిర పార్టీ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్, ఎన్నికల అబ్జర్వర్ మల్లుప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని వైఎస్సార్‌సీపీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని అనంతరాజుకు సూచించారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కలిసి కట్టుగా పని చేయండి



కృష్ణమూర్తితో మాట్లాడుతున్న అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పేర్కొన్నారు. గురువారం పట్టణానికి చెందిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎస్ కృష్ణమూర్తిని ఆయన కలిశారు. వార్డుల్లో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

లేపాక్షి: కొండూరు గ్రామంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు, మైదుగోళం గ్రామంలో సాయంత్రం 4 గంటలకు వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని మండల కన్వీనర్ నారాయణస్వామి గురువారం తెలిపారు. హిందూపురం లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు శాంతమ్మ, దీపిక హాజరవుతారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

పావగడ: తాలూకాలోని బుగుడూరు గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బోయ తిప్పేస్వామి కుటుంబాన్ని స్వామి జపానంద జీ ఆదుకున్నారు. గురువారం ఆయన బాధితుడి ఇంటికి వెళ్లి వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందించారు.


ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండి

రొళ్ల: మండల పరిధిలోని ఎం.రాయాపురం, రొళ్ల, హులికుంట పంచాయతీలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్, జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ హాజరవుతున్నట్లు తెలిపారు. అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

హైవేపై కారు బోల్తా

చిలమత్తూరు: మండల సరిహద్దు 44వ నంబర్ జాతీయ రహదారిపై కారు బోల్తా పడింది. గురువారం చిలమత్తూరు వైపు నుంచి బాగేపల్లి వైపు వెళుతుండగా సరిహద్దులోని ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న పలువురు గాయపడగా బాగేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన కారును బాగేపల్లి పోలీసులు పరిశీలించారు.

రహదారి సౌకర్యం కల్పిస్తాం



తండా వాసులతో మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి

మడకశిరరూరల్: గుర్రపుకొండ ఎగువ తండా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఓ రైతు తన పట్టా భూమిలో ట్రెంచ్ తీయడంతో తండాకు రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నట్లు తండావాసులు పేర్కొనడంతో ఆయన స్పందించి సర్పంచ్ నర్సేగౌడ్, ఎంపీటీసీ నరసింహమూర్తితో కలిసి మాట్లాడారు. రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని సర్పంచ్ తెలిపారు. పట్టా భూమిలో రోడ్డు వేయకూడదని చెప్పడంతో పనులు చేపట్టలేదన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్

గుడిబండ: జంబులబండ, కేకాతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు 6వ వార్డు సభ్యుడు తిమ్మప్ప, భూతరాజ్, భీమరాజు, బాలక్రిష్ణ, మారుతీతోపాటు దాదాపు 20 కుటుంబాలు గురువారం వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరికి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా ఈరలక్కప్ప, ఎంపీగా బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. జెడ్పీటీసీ భూతరాజు, మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్, బీసీ సెల్ కార్యదర్శి పాండు, నాయకులు మారుతి, నిజలింగప్ప, రాజు, నగేష్, సురేష్ పాల్గొన్నారు.

నేడు జ్యోతుల మహోత్సవం



అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి ఉషశ్రీ చరణ్

సోమందేపల్లి: సోమందేపల్లిలో చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవం శుక్రవారం తెల్లవారు జామున జరగనుంది. అందులో భాగంగా గురువారం ఆలయ కమిటీ అధ్యక్షుడు డీ.సీ. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పూజలు చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

చౌడేశ్వరి అమ్మవారిని మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు డీ.సీ.ఈశ్వరయ్య వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించారు. నారాయణ రెడ్డి, వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, ఉప సర్పంచ్ వేణు, నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు.

బీసీల ద్రోహి చంద్రబాబును నమ్మొద్దు



వానవోలు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్

- జీసీలు, పేదల సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం
- మంత్రి ఉషశ్రీచరణ్

గోరంట్ల: చంద్రబాబు బీసీల ద్రోహి అని, ఆయన్ను నమ్మవద్దని స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీచరణ్ ప్రజలకు సూచించారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొలిమిపల్లి, గుంటిపల్లి, గంటిపల్లి తండా, వానవోలు, వానవోలు తండా ముత్తరాయుని తండా, తాటిమాకులపల్లి, ఉగ్రరాంపల్లి, పెట్టకుంటపల్లి, కమ్మవారిపల్లి, యర్రయ్యగారిపల్లి, చౌండూరివాండ్లపల్లి, ఎమకలగుట్టపల్లి గ్రామల్లో మంత్రి ఉషశ్రీ చరణ్ గురువారం రోడ్‌షో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగనన్న పేదల సంక్షేమే లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఆరు వందలకు పైగా హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. బీసీలను ఓటు బ్యాంక్ రాజకీలయకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. మోసపు హామీలతో మరోమారు మీ ముందుకు వస్తున్నారని, ఆయన మాటలను నమ్మవద్దన్నారు. సీఎం జగనన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట వేశారన్నారు. తాజా ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో వందకుపైగా పైగా సీట్లను ఆయా వర్గాలకు కేటాయించారని గుర్తు చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి తనను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిని శాంతను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి భర్త చరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ పాలేజయరాంనాయక్, ఎంపీపీ ప్రమీల, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ముఖ్యనాయకులుసర్పంచులు పాల్గొన్నారు.

మహిళా కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలి

- జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, పార్టీ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్,వేదికపై పార్టీ పరిశీలకులు అశోక్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి

మడకశిర: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలుపు బాటలో నడిపించేందుకు మహిళా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, పార్టీ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పుట్టకామప్ప అధ్యక్షతన పార్టీ మండల, అర్బన్ పరిధిలోని మహిళా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహిళా కార్యకర్తలకు ఎన్నికల ప్రచారంపై దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో మహిళా కార్యకర్తలు బృందంగా ఏర్పడి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్ అన్ని అంశాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సంక్షేమ పథకాల్లో కూడా మహిళలకే అగ్రస్థానం వేశారని తెలిపారు. పార్టీ, ప్రభుత్వ పదవుల్లో కూడా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. మహిళా సంఘాల రుణాలను మాఫీ చేశారని తెలిపారు. నవరత్నాలు పూర్తి స్థాయిలో అమలు చేసి పేదలను అదుకున్నారని తెలిపారు. వీటిని మహిళా కార్యకర్తలు ప్రచారం సందర్భంగా ప్రజలకు వివరించాలని కోరారు. పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు శాంతమ్మ, ఈరలక్కప్ప గెలుపునకు కష్టపడి పని చేయాలని కోరారు. కష్టపడి పని చేసిన మహిళా కార్యకర్తలకు పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి నర్సేగౌడ్, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని,రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, రంగేగౌడ్, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి,జీబీ శివకుమార్,అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, మండల కన్వీనర్ రామిరెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ,న్యాయవాది అశ్వత్థనారాయణ, జేసీఎస్ కన్వీనర్ల నాగేంద్రయాదవ్, విక్రమ్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు నేత్రవతి, శాలిని పాల్గొన్నారు.

అమరాపురం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, ఎన్నికల పరిశీలకులు పోకల అశోక్‌కుమార్, ప్రసాద్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు మహిళా కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వాగేష్, రవిశేఖర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హులుకూరు కాంతరాజు, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ గగన, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీలు క్రిష్ణమూర్తి, లలితమ్మ పాల్గొన్నారు.

గుడిబండ: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ ఇంటి ఆవరణంలో మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తల సమావేశం జరిగింది.

అగళి: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మహిళా కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకుడు పోకుల అశోక్‌కుమార్ దిశా నిర్దేశం చేశారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి



హొట్టేబెట్టలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఈరలక్కప్ప, శాంతమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

రొళ్ల: రాష్ట్రంలో నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నవరత్నాల పథకం కింద అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మ పేర్కొన్నారు. హొట్టేబెట్ట, బీజీ హళ్లి పంచాయతీలోని హొట్టేబెట్ట, కల్లురొప్పం, కొత్తపాళ్యం, కేపీ తండా, కొడగార్లగుట్ట ఎస్సీ కాలనీ, కొడగార్లగుట్ట, టీడీ పల్లి, జీజీ హట్టి, ఏ.వడ్రహట్టి, అగ్రహారం, మల్లసముద్రం, బీజీ హళ్లి, మల్లినమడుగు పంచాయతీ కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, నియోజకరవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్, జెడ్పీటీసీ సభ్యుడు బి.అనంతరాజు, సర్పంచులు ప్రకాష్, సదాశివప్ప, శారదమ్మ తదితరులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల ముంగిటకే వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను అందజేస్తోందన్నారు. మాజీ సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో బూటకపు హామీలు ఇస్తున్నారని, వాటిని నమ్మి మోసపోవద్దని సూచించారు. నవరత్నాల సంక్షేమ పథకాలు తిరిగి యథావిధిగా కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



చంద్రమౌళికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు

నివాళులర్పించిన నేతలు

హొట్టేబెట్టలో అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రంగనాథప్ప (72)కు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ, ఎంపీపీ కవిత నివాళులర్పించారు. రంగనాథప్ప కుటుంబానికి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక..

టీడీ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు చంద్రమౌళి తన అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రమౌళికి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. డైరెక్టర్ నేత్రావతి, వైస్ ఎంపీపీ నాగరాజు, జేసీఎస్ కన్వీనర్లు నాగేంద్ర, లోకేష్, కేటీ నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, సంతోష్, తిమ్మప్ప, డాక్టర్ శివప్రసాద్, విజయరంగేగౌడు, నగేష్‌రంగారెడ్డి, రంగప్పరాజు, ఎంజే యంజారప్ప, శశికుమార్, ప్రసన్నకుమార్, రవికుమార్, ముద్దారెడ్డి, దేవరాజు, గోవిందరాజు, రాజు, మంజునాథ్, చిత్తయ్య, ఆనంద్, బసవరాజు, నగేష్, నాగేంద్ర పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

హిందూపురం/టౌన్: కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడి బడుగు బలహీన వర్గాల ప్రజల్లో చైతన్యం తెచ్చి గొప్ప సంఘ సంస్కకర్త జ్యోతిరావుపూలే అని హిందూపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎన్.దీపిక అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని గురువారం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. టీఎన్.దీపిక మాట్లాడుతూ విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి తొలుత తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. జ్యోతిరావు పూలే దేశానికి అందించిన సేవలను కొనియాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా జ్యోతిరావుపూలే బాటలో నడిచి పేదల అభ్యున్నతికోసం పెనుమార్పులకు నాంది పలికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున, ఆసీఫ్‌వుల్లా, పరుశురాం, ముస్తక్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, నాగరాజు, బసిరెడ్డి, లక్ష్మినారాయణ, చంద్‌బాషా, నాగభూషణరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూగూరు వద్ద జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉద్యోగుల సంఘం జిల్లా సహాధ్యక్షుడు శివన్న, తాలుకా అధ్యక్షుడు జగదీష్, జిల్లా సభ్యులు ఫణీంద్ర, రామ్మోహన్, శేఖర్, నాగభూషణం, నాగరాజు, రవి, శేఖర్, నారాయణస్వామి పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు.

మడకశిర: పట్టణంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పూలే విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు హనుమంతు ఆధ్వర్యంలో కూడా ఈ వేడుకలు జరిగాయి. జిల్లా యూటీఫ్ గౌరవాధ్యక్షుడు కె.భూతన్న, గుడిబండ మండలాధ్యక్షుడు డి.నరసింహప్పలు జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళి అర్పించారు. వై.జోగప్ప, మూడ్లగిరియప్ప తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీఎన్.దీపిక



హిందూపురంలో జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ, ఓబీసీ సంఘాల నేతలు

ఇలియాజ్‌సేర్‌కు కన్నీటి వీడ్కోలు

హిందూపురం: అనారోగ్యంతో మృతి చెందిన విశ్రాంత ఐపీఎస్ అధికారి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఇలియాజ్ సేర్ అంత్యక్రియలు గురువారం పట్టణంలోని శ్మశానవాటికలో నిర్వహించారు. కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు. అంతకుముందు ఎంపీ గోరంట్ల మాధవ్, హిందూపురం ఎంపీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బి.శాంతమ్మ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లివేణురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ నేతలు మధుమతిరెడ్డి, మాజీ సమన్వయకర్త వేణుగోపాల్‌రెడ్డిలు ఇలియాజ్ సేర్ భౌతికకాయానికి నివాళులర్పించారు.



భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎంపీ అభ్యర్థి బి.శాంతమ్మ, చైర్‌పర్సన్ ఇంద్రజ

డప్పు వాయిద్యాల పోటీలు

హిందూపురం: కేవీపీఎస్ ఆధ్వర్యంలో హిందూపురంలో గురువారం డప్పు వాయిద్యాల పోటీ జరిగింది. బాపూజీ నగర్ కొట్నూరు, అంబేడ్కర్ నగర్, ఇందిరమ్మ కాలనీ, సింగిరెడ్డిపల్లి ప్రాంతాల కళాకారులుపాల్గొన్నారు.